

# సుభద్రా పరిణయం

గరిమెళ్ల నరసింహశర్మ

వధ్యాహ్నం మూడుగంటలయింది. హౌరా స్టేషనంతా మెడ్రాసు మెయిలు ప్రయాణీకులతో చాలా హడావిడిగా వుంది. ఫస్టుక్లాసు కంపార్టుమెంటు దగ్గర సుభద్ర, ఆమె అన్న, వదిన నిలబడి వున్నారు.

"జాగ్రత్త సుభద్రా! రాత్రిప్రయాణం కూడాను. ఒంటరిగా వెళ్ళాలి. వాని నాలుగు బెర్తుల కంపార్టుమెంటులో రిజర్వేషను అయినా బాగుండును. అసలిది దొరకడమే బ్రహ్మాండమయింది," అన్నాడు ఆమె అన్న.

"నాకేం పరవాలేదన్నయ్యా! అయినా ఖరగ్‌పూరునుంచి ఇంకెవరో వస్తారుగా. అయినా ఎంత, తెల్లవారేసరికి చేరుకుంటాను" అంది అన్నగారికి ధైర్యం చెపుతూ సుభద్ర.

"మీ చెల్లెలేం, తెలివితక్కువది కాదులెండి. ఇంకో పదిమందిని కూడా అమ్మేసొస్తుంది, ఈ రైలుతో పాటు."

"అలాగాపాపం! మీ ఆవిడపాపం చాలా అమాయకురాలునాయనా! జాగ్రత్తగాతీసికెళ్ళండిక; ఇంతమహాపట్నంలో తప్పిపోయినా కష్టమే." అంది వదినగారిని వేళాకోళం చేస్తూ సుభద్ర.

"అందుకే మీ అమ్మగారు చెప్పిన మాట విని శుభ్రంగా పెళ్ళిచేసేసుకొన్నావంటే, ఇంక ఒంటరి ప్రయాణాలబాధ నీకుండదు" అంది వదిన నుద్దేశిస్తూ. ఇంతలో గార్డు విజిలు వేసి ఆకుపచ్చ జండా ఆడించేడు. "జాగ్రత్తమ్మా. ఇక ఎక్కు. రైలు కదలుతుంది. నాన్నగారూ, అందరూ కలిసి ఆలోచించండి. ఏదిబాగుంటుం దంటే అలాచేద్దాం. నా వుద్దేశం అడిగితే ఇంకా చదివించాలనే వుంది. అయినా నాన్నగారున్నారుకాదూ. ఆయనిష్టప్రకారం చేద్దాం?"


"ఇదిగో సుభద్రా వెళ్ళగానే వుత్తరం రాయి. లేకపోతే యిక్కడ మీ అన్నగారు భరతనాట్యం మొదలెడతారు" అన్నది వదిన,

అదే బయలుదేరే సేవ నడడాన్ని కొత్త యింజనుమంచి హుషారుగా కూత వేసి పెద్దగా నిట్టూర్చి బయలుదేరింది. సుభద్ర బరువెక్కిన హృదయంతో కంపార్టుమెంటులోకి వెళ్ళిపోయింది.

కిటికీలోంచి ప్రకృతి సౌందర్యం చూస్తూ ఆమె అనుకున్నది నెలరోజులు ఎంతలో గడిచిపోయేయి. "నాన్నగారూ అందరూ కలిసి ఆలోచించండి." అన్న అన్నగారి మాటలు గుర్తుకొచ్చేయి. నాన్నగారి వుద్దేశ్యం ఎలాగున్నా, అమ్మమాత్రం చదివించడానికి ఒప్పుకోదు.

"పెళ్ళీడుపిల్లకి ఇంకా కాలేజీ చదువు లెందుకురా? ఎంత చదివినా వంటిల్లు తప్పుతుందా? ఆపాటిదానికి డబ్బెందుకు ఖర్చు చెయ్యడం" అని వత్తులు నలుపుతూ మామ్మ రోజూ ఓసారి వస్తూనే వుంటుంది. నాన్నగారు టెలిగ్రాం ఇవ్వడం

## మీ సొమ్మునకు మేలైన విలువ




మీరు కొనుటకు వెచ్చించిన సొమ్ములోని ప్రతి రూపాయికీ ప్రతిఫలముగా మీకు నెలలకు తరబడి శ్రమనీయక, అధిక కాలం పని చేసే బ్యాటరీయే పరపమైన ధరగల బ్యాటరీ. ఈ పనినే వసన్మకంగా చేసేది సిల్వర్ ఎక్సైడ్ బ్యాటరీ తయారీలో నిశితమైన పరీక్షలకు గురిచేయబడినది గాన, ఎక్కువ శక్తి నిల్వచేసి, శక్తివంతంగా పని చేయునట్లు నిర్మింపబడినది.

* అధికకాలం మనగల పి బి 95 అలాయి ప్లేట్లు
* సామాన్యంగా చెడిపోని పోర్విక్ సెపరేటర్లు
* తాకిడికి తట్టుకొనగల గట్టి రబ్బరుకంటెయినర్లు

ఇతర బ్యాటరీలు నిల్చినా ఇదిమాత్రం ఇంకా పని చేస్తూంది.

సిల్వర్ IS 395 ISI
# ఎక్సైడ్

క్లోరైడ్ & ఎక్సైడ్ బ్యాటరీస్ (ఈస్టర్న్) ప్రైవేట్ లిమిటెడ్. EBSC 21

మద్రాసు, ఆంధ్ర, కేరళ, మైసూరు రాష్ట్రములకు ప్రధాన ఏజెంట్లు:
జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు-2.
బ్రాంచిలు: కోయంబత్తూరు, బెంగుళూరు, సికింద్రాబాద్.





## పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్ని, మీ పరిస్థితి దర్శనుగురించిన్ని మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ పరిపూర్ణ చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదిలగాయతు 12మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము. ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, విధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పీ. గా పంపగలము. (వి. పి. చార్జిలు ప్రత్యేకం) దుష్గ్రహము లేవయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన ఫోర్కాస్టు మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.


# సుభద్రా పరిణయం

బట్టి చూస్తే అమ్మవాళ్ళమాటే నెగ్గేటట్టు తోస్తున్నది. ఇలా ఏవేవో భవిష్యత్తు గురించి ఊహించుకుంటూ కూర్చుంది సుభద్ర!

ఇంతలో మెయిలు ఫ్లాగ్ పూర్తి చేసుకుంది. ఆమె స్నేహితురాలు అనసూయ వచ్చింది తనను చూడడానికి.

"ఏమే, సుభద్రా! మా యింట్లో ఒక్క పూటైనా వుండకుండా వెళ్ళిపోతున్నావు కదూ?" అంది అనసూయ.

"అది కాదే అనూ! ఈమాటొచ్చేప్పుడు తప్పకుండా దిగుతాను. మా నాన్నగారు అర్జంటుగా రమ్మని టెలిగ్రాం యిచ్చేరు. అంచేత వెళిపోతున్నాను. అందుకే నీకు, సరోజకి కూడా టెలిగ్రాం ఇచ్చేను. అసలింకేం పనుంది మనకి తిరగడం తప్ప?"

"అయితే నీకు పైకి చదువుదామని లేదా?"

"ఏమో? మా నాన్నగారు, అన్నయ్య చదివించుతామంటున్నారు, కాని మా అమ్మగారు వాళ్ళూ మాత్రం అందుకు ఒప్పుకో లేదు."

ఇద్దరూ బుక్ స్టాలుకెళ్ళేరు.

"అయితే ఇంత అర్జంటుగా టెలిగ్రాం మీద రప్పించడం దేనికి? నీకేం తెలీదా?"

"ఆఁ! నాకు తెల్సు," అనిమాత్రం అంది సుభద్ర సిగ్గుగా!

"ఓహో! అర్థమయిందిలే? జాగ్రత్త సుమా. సెలక్షనులో పొరపాటు పడకేవు!"

"పోనీ నువ్వూ రావలసింది సెలక్షను చేద్దువు."

"ఒకరోజు ముందే తెలియచేసి వుంటే వచ్చివుండేదాన్ని. అయినా నువ్వు టెలిగ్రాములమీద పెళ్లికొడుకును చూడబోతున్న దానివి మమ్మల్నెందుకు పిలుస్తావే?"

"పోనీ అలాగే అనుకో" అంది సుభద్ర!

ఇంతకీ వారేం చదువుకున్నారు! అందగాడేనా? ఏమేనా ఆ సిగ్గ్రాఫ్ వుందా?" అంటూ వరసగా అడిగేసింది.

"ఏమో? ఎవరికి తెల్సు?"

పోనీ ఒక్క ఉత్తరం ముక్క...

"తప్పకుండాను ఆఁ! ఇంకపన టైమయిపోతున్నది", అని కొనుక్కున్న పుస్తకానికి డబ్బు చెల్లించి ఇద్దరూ కంపార్టుమెంటు దగ్గరికి వచ్చేరు.

అప్పటికప్పుడే ఎవరో సామాను లోపల పెట్టించేరు. ఇంతలో రైలు కదిలింది "మరి వస్తానే అనూ! మర్చిపోకు" అంది సుభద్ర.

అనసూయ ఏమో అందికాని కంపార్టుమెంటు దూరమవడాన్ని వినిపించలేదు. కనుచూపు మేరవరకు చేతిరుమాల్ని ఊపు

మీద కూచుని బట్టలు తీసుకుంది మార్చుకోడానికి, ఇంతలో బాత్ రూమ్ లో కెళ్ళి నాయన బయటికొచ్చాడు. ఆయన రాగానే ఆమె లోపలికి వెళ్ళింది. అతను లోపల పర్సు మర్చిపోయేడు. ఆమె తీసింది దాని మీదున్న విజిటింగు కార్డు చూసింది. 'ఎమ్. కృష్ణారావు, బి. ఇ.' అనివుంది. మళ్ళీ అక్కడే పెట్టేసి బయటికొచ్చేసింది.

"ఏమండీ! మీ పర్సు లోపల వదిలేశారు" అంది.

అతను తెచ్చుకుని "థాంక్స్" అన్నాడు. ఆమె మాట్లాడలేదు. చిన్న నవ్వునవ్వి ఊరుకుంది. అతను మీద బెర్త్ మీద తన పక్క అమర్చుకుని "మీరు పడుకుంటారా? లేకపోతే యింకొంచెంసేపు మేలుకుంటారా?" అని ప్రశ్నించేడు. ఆమె చదువుతున్న పుస్తకం మూసివేయడం చూసి.

"అబ్బే! అప్పుడే పడుకోను. మీకు కావాలంటే లైటార్పేసుకోండి" అంది సుభద్ర.

"అక్కరలేదు. మీకు యిబ్బంది లేదంటే అక్కడ కూర్చుందామని," అంటూ కిటికీ దగ్గర సీటు చూపించేడు.

"ఆఁ! ఆఁ! నాకేం అభ్యంతరం లే"దంది ఆమె.

"థాంక్స్" అన్నాడు మళ్ళీ.

ఆమెకూడా యివతల కిటికీవద్ద కూర్చుంది నిశ్శబ్దంగా.

కొంచెంసేపయేక "ఏమండీ? నేనిక్కడ కూర్చోడం మీకు పడుకోడానికి యిబ్బందిగా వుంటే చెప్పండి. పైనే కూర్చుంటాను" అన్నాడు చదువుకుంటున్న పుస్తకం మూసివేస్తూ.

"నాకేం యిబ్బంది లేదండీ! అయినా టైమింకా ఆరే అవలేదుగా పడుకునేందుకు" అంది. అతన్నేమో అడగాలనుకుంది కాని అడగలేక పోతున్నది. ఇంతలో వాలానూరొచ్చింది. అతను క్రిందికి దిగేడు. సుభద్ర లేచి ఫ్లాస్కు చూసుకుంది. ఖాళీ! తలుపుదగ్గరగా నుంచుని బేరర్ కోసం చూడసాగింది.

ఆమె ఫ్లాస్కు చూడ్డం అతను చూసేడు. కంపార్టుమెంటు దగ్గరగా వచ్చి "ఏమండీ, మీ కేమైనా కావాలా? చెప్పండి నే తెచ్చిపెడతా" నన్నాడు.

"ఆఁ! అబ్బే! నాకేం అక్కరలేదండీ" అంది తడబడుతూ.

"పరవాలేదండి ఆమాత్రంపని చేసిపెట్టడానికి నేను తగనా? మీల్సుకి చెప్పమంటారా?" అన్నాడు.

"వద్దు. కాస్త కాఫీ తెచ్చిపెట్టండి" అని ఫ్లాస్కు యిచ్చింది. విజిలిచ్చేలోపుని రెస్టారెంటువేపు గబగబా అడుగులేసుకుని వెళ్ళిపోయేడు. మరికొంతసేపటిలో తిరిగివచ్చి కాఫీ అందిచ్చేడు ఆమెకి. రైలు కదిలింది. ఇద్దరూ కొంతసేపు మౌనంగా కూర్చున్నారు.

"ఏమండీ! మీ రాభోజనం చెయ్యరా?" అని ధైర్యంగానే అడిగిందామె.

"నేను రైల్లో ఎప్పుడో కాని భోంచెయ్యను"

"మరి?"

"బ్రెడ్ అవీ తీసుకుంటాను," అన్నాడు పేపరు మూస్తూ.

"అయితే కొంచెం కాఫీ తాగండి" అంటూ ఫ్లాస్కు తీసి రెండు గ్లాసులలోను పోస్తూ.

"అరె! నాకేం వద్దండి. నేనిప్పుడే కాఫీ, టిఫిను తీసుకుని ఓకు పట్టుకొచ్చేను" అన్నాడు.

"కాఫీ కేమిటండీ. అయినా ఎంతిచ్చేనుకనక. కొంచెం త్రాగండి" అంది గ్లాసందిస్తూ.

ఇద్దరూ కాఫీ తాగడం పూర్తిచేశారు.

అతను గ్లాసుపట్టుకుని లేచేడు.

"అరెరె! మీకెందుకీ శ్రమ. ఇలా యివ్వండి" అంటూ బాత్ రూమ్ కి అడ్డంగా వెళ్ళింది. ఇంక తను వెళ్ళలేక గ్లాసామెకు అందిచ్చేడు. సుభద్ర నవ్వుకుంటూ గ్లాసు తీసుకుని కడిగేసి బయటకొచ్చింది.

"మీరిచ్చిన కాఫీ కాదుకానండీ, ఆయాసం వస్తున్న"దన్నాడు.

ఆమె గట్టిగా నవ్వేసి "ఎంతయిందండి కాఫీకి?" అంది.

"పొద్దుట బిల్లు వస్తుంది లెండి. ఇప్పుడెందుకు దాని సంగతి" అంటూ "మీరెంత వరకు వెళుతున్నారు" అన్నాడు.

"విజయనగరం. మరి మీరు?" ఎదురు ప్రశ్న వేసింది.

"విశాఖపట్నం. విజయనగరం మీ స్వస్థలమా?"

"అలాంటిదే! దగ్గర దగ్గర పదిహేనేళ్ళయింది మావాళ్ళొచ్చి".

"మీరు కలకత్తా పనిమీద వెళ్ళారా?"

"మా అన్నయ్యగారింటికి శెలవలకి వెళ్ళేను."

"మీరేం చదువుతున్నారు?" అతను కుతూహలంగా ప్రశ్నించేడు.

"బి. ఎ. పాసయ్యేను. మీరిప్పుడేం చేస్తున్నారు," అందామె.

"హార్బరులో యింజనీరుగా పని చేస్తున్నాను. మీరు ఎమ్.ఎ. చదువుతారా? లేకపోతే ఇంటిలో ఆపేస్తారా?" అన్నాడు.

"ఏమో? మా నాన్నగారూ వాళ్ళు ఏంచెయ్యమంటే అదే."

"మీ వుద్దేశ్యం. చదవాలనివుందా అసలు?" అన్నాడతను.

"ఆఁ!" అని నవ్వేసింది "మా అందరివుద్దేశ్యాలు ఎలావున్నా మా అమ్మగారు వాళ్ళు మాత్రం యింకొద్దని పట్టుపడుతున్నారు."

"అంటే చదువుమాన్పించి పెళ్ళి...... గట్రా చెయ్యాలనుకుంటున్నారా?" అతనంత నాటిగా ప్రశ్నించేసరికి సుభద్ర


## డాక్టర్ డిగ్రీ పొందండి !

ఇంటిలో తీరికగా కూర్చొని వుంటే ప్పుడు, పోస్టల్ ట్యూషన్ పొంది, ప్రభుత్వ రిజిస్ట్రేషన్ పొందిన కాలేజి ద్వారా మీరు డిప్లొమా పొందవచ్చును. ఉచిత ప్రాస్పెక్టస్ కు వ్రాయండి.

Indian Homoeo-opathic Colle e (AWM) Jullundur City.

RATNAMS 'N'-OIL.

అంగవరములు బలహీనత చెంది, చిన్నదనమో తిరిగి యథాప్రకారం అయి పూర్తి సౌఖ్య మనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి గలది. 1 సీసా రూ. 10 లు వి. పి. 1-4-0 కావలసినవారు ముందుగా 1-4-0 పంపేది. ఇందులో స్పెషల్ రకం అర్జంటుగుణమునకు రూ. 25-0-0 లు.

డాక్టర్ రత్నంసన్స్, (Estd 1904) మలక పేటబిల్డింగ్స్, అజంపూరా మార్కెట్ వద్ద, హైద్రాబాద్ (దక్కన్) 2 A.P.



పెప్స్

లోక ప్రసిద్ధయిన

గొంతు మరియు గుండె బిళ్లలతో రొమ్ము పడిశెము

త్వరితంగా నివారించ బడినది

గొంతు నొప్పి, రొమ్ము పడిశెము దగ్గులు, జలుబులు, గొంతు మరియు గుండె బిళ్లలైన పెప్స్ తో త్వరితంగా నివారణ యగును. పెప్స్ ను చప్పరించి, నొప్పిని నివారించి క్రిములను నిర్మూలించే దర్శను జరుపునట్టి... అందరికమనకర అవిరులను ఆస్వాదించండి.



పెప్స్


గొంతు మరియు గుండె బిళ్లలు

మందుల వ్యాపారు లందరి వద్దనూ దొరకును

వి. ఇ. వుల్ ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.

FPY-56-TEL

సోల్ ఏజెంట్లు: దాదా & కంపెనీ, 86, నైనప్పనాయక్ వీధి, మద్రాసు-8.



"లాభంలేదు. ఒక పన్ను తీసెయ్యాలి."
చిత్రం : జె. సత్యనారాయణ.

# ★ సుభద్రా పరిణయం ★

సిగ్గుతో తలదించుకుంది.

అతను కూడా అలా అడిగినందుకు సిగ్గుపడిపోయేడు. "ఏదో పొరపాటున నేనేదో అనేశాను" అని యింకా ఏదో అనబోతూ వుంటే.

"పరవాలేదులెండి. అసలిప్పుడు నేను ఆపనిమీదే వెడుతున్నాను" అనేసింది గబుక్కున. ఇద్దరూ నవ్వుకున్నారు. "ఇంక నేను పడుకుంటాను. మీరు పడుకునేటప్పుడు లైట్లార్పివేసి మరీ పడుకోండి" అని పైబెర్తుకి వెళ్లిపోయేడు కృష్ణారావు. ఆమె కూడా లైట్లార్పి పడుకున్నది.

రాత్రి పన్నెండో గంట దగ్గరపడుతున్నటుంది. మెయిలు కా కి చేరుకుంది. వాతావరణం అంతా చల్లగావుంది. వాన కురుస్తున్నది. బయటనుంచి ఎవరో తలుపు తడుతున్నారు. అతనులేచి లైట్లువేశాడు. ఆమె ప్రశాంతంగా నిద్రపోతోంది. ఆమె మనస్సులో ఏమి వూహించుకుంటోందో కాని ఆమె పెదిమలమీద చిరునవ్వు మెరుస్తూ వుండిపోయింది.

తలుపు తీశాడు. ప్లాట్ ఫారంమీద ఎవరో ఒక అమ్మాయి ఒక ముసలాయన నుంచుని వున్నారు.

"ఎవరండీ? ఎవరుకావాలి మీకు?" ప్రశ్నించేడు వారిని.

"సుభద్రనే ఆవిడ ఈ కంపారుమెంటులో వుందని గార్డు చెప్పాడు. ఆమెకోసం వచ్చేను" అన్నది కిందనుంచి ఆమె

"ఆఁ! ఇందులో నే వున్నారు. వుండండి" అని ఆమెను మెల్లగాపిల్చాడు కాని ఆమె లేవలేదు. మెల్లిగా తట్టిలేపేసు, ఆమె త్రుళ్లిపడి "ఏంకావాలి" అంది.

"మీకోసం ఎవరో వచ్చారు. కిందవున్నారు" అన్నాడు.

"అరె! మరిచిపోయేను అప్పుడే కటక్ వచ్చేశామా" అంటూ క్రిందికి దిగింది.

"ఏమే సుభద్రా! అంత మొద్దునిద్ర? నేను నీకు రమ్మని వైరిచ్చి మరీ పడుకున్నావు?"

"మరిచిపోయేనే సరూ! పొరపాటయింది."

"అవును కాని, తరవాత కార్యక్రమమేమిటి? పరీక్ష ప్యాసయ్యేవుకదా? పైకి చదువుతావా? అవును కాని సుభద్రా! మా కెవ్వరికీ తెలియకుండానే పెళ్ళిచేసేసుకున్నావే? టీపార్టీ యివ్వబడుతుందనా? పోనీలే, మా ప్రజెంట్సు మాకు మిగులు" అని గబగబా అనేసింది సరోజ.

"ఏమిలేవ్ సరూ?"

"అదాచుదామనుకున్నా దాగుతుందేమిటి. నిన్ను లేపింది మీ ఆయనకదూ?"

"చంపేశావ్! ఆయనెవరో ఖరగ్పూర్‌లో ఇంజనీరు. ఏదోపనిమీద విశాఖపట్నం వెళుతున్నారు. నేనింకా ఆ పని మీద వెళుతున్నాను. ఇంకా నయం; మీ ఆవిడని లేపండన్నావు కాదు" అని వెనక్కి చూసింది. అతను వారి ప్రక్కనే నిలబడి వున్నాడు. ఇద్దరూ సిగ్గుతో తలలు వంచేసుకున్నారు. ఇంతలో గార్డు విజిలువేశాడు.

"మరి టైమవుతున్నది. వెళ్ళొస్తాను" అంటూ రైలెక్కింది సుభద్ర.

"శుభలేఖమాత్రం పంపించు" అంది సరోజ.

"అయ్యో తల్లీ! నీకు పంపకుండానా" అంది. ఇద్దరూ నవ్వుకున్నారు. రైలు మళ్ళీ తనపనిలో నిమగ్నమయింది. సుభద్ర తలుపు లోపల గడియవేసింది. ఎందుకో ఆమెకు అతన్ని చూడ్డానికి సిగ్గేసింది. అతికష్టంమీద "క్షమించండి. అది మిమ్మల్ని పొరపాటర్థం చేసుకుంది" అంది తలదించుకునే.

"అరె! దాంట్లో ఏముందండి! మీరు పడుకుని వున్నప్పుడు ముందుస్టేషన్లో నా స్నేహితుడూ అలాగే అడిగేడు. మిమ్మల్ని చూసి" అన్నాడు.

అప్పుడామె అతనుకూడా అవివాహితుడని అర్థంచేసుకుంది. ఎవరిమానాన్న వాళ్ళు పడుకున్నారు.

పొద్దుట కాఫీ అవీ అతనే తెప్పించేడు. రాత్రి తెచ్చిన కాఫీకి డబ్బు యివ్వనిచ్చేడు కాదు.

ఇంతలో విజయనగరం వచ్చింది. "నేనిక్కడ దిగిపోతున్నానండి! మీకు చాలా శ్రమకలిగించేను" అంది.

"శ్రమకేముందండి? స్నేహం! అంతే" అన్నాడు. తనవాళ్ళెవరైనా వచ్చేరేమో అని చూసింది. ఎవ్వరూ రాలేదు. కూలీ లేక సామాను పట్టించుకుని వచ్చేస్తూ వుంటే గేటు దగ్గర తండ్రి ఎదురయ్యేడు.

"ఏమమ్మా! సుఖంగా వచ్చేశావా? ఏం యిబ్బందిపడలేదుకదా? ఇవాళ మెయిలు ముందేవచ్చింది" అన్నారు ఆమె నాన్నగారు.

"ఏం యిబ్బంది పడలేదు నాన్నగారూ! కులాసాగా వచ్చేసేను" అంది. ఇద్దరూ యింటికివచ్చేశారు.

మధ్యాహ్నం భోజనంచేసి పడుకుంది. అతని రూపం, చలాకీతనం, ఆకళ్ళు; ఆచిరునవ్వు ఆమె హృదయానికి పట్టేసేయి. అతనిలో ఏదో ఆకర్షణశక్తివుంది అనుకొంది అతన్ని మననం చేసుకుంటూ. ఆరోజల్లా పరధ్యాన్నంగా గడిపింది ఆమె. రెండు మూడుసార్లు ఇంట్లో వాళ్ళు అడిగేరు కూడా నువేనికురించి ఆలోచిస్తున్నావని. ఏదో సాకు చెప్పింది తను. రాత్రి ఏవేవో వూహించుకుంటూ నిద్రించింది. తెల్లవారి తల్లివచ్చి లేపేవరకు ఆమెకు తెలివిరాలేదు. లేచి మెల్లిగా కాలకృత్యాలు తీర్చుకున్నాక అలంకారం చేసుకునేసరికి 9 గంటలయింది.

ఇంతలో ఆమె చిన్నన్నయ్య వచ్చి "అమ్మా పెళ్ళివాళ్లొచ్చేసేరు" అన్న కేకతో పక్కగదిలోకి పరిగెట్టు కెళ్ళిపోయింది.

వచ్చిన పెళ్ళివారు కాఫీ టీ ముగించేక నాన్నగారు "అమ్మాయిని తీసుకురండి" అని

(45 వ పేజీ చూడండి)

తాను సామాన్యంగా అడగలేననుకున్న, అదు కూడా మనకున్న ప్రశ్న సూటిగా వేశాడు.

నాయకుడు ఉలిక్కి పడ్డాడు. 'నా కన్న బిడ్డే దొరా - కాదని నే నంటినా' అన్నాడు. 'మరి దేవుడిచ్చిన బిడ్డేమిటి ?' అన్నాడు వెంకన్న. 'కన్న బిడ్డలంతా దేవుడిచ్చిన బిడ్డలు కారటోదొరా, నీ తల్లికి నువ్వు గాకుంటవా — నా తల్లికి నేను గాకుంటనా.'

ఈ మాటలకు వెంకన్న మనస్సులో చీకటి తునా తునకలై వెలుగు చీకట్లైనది. ఆధారములేని అనుమానానికి ఒక నిటారు నీడ పడినది.

నాయకుడు కంటనీరెట్టి అనలేక ఈ మాటలన్నాడు. 'ఏడుగురు బిడ్డల పుట్టి ఇంట దీపం నిలకపోగా ఈ చిన్నది కడసారం పుట్టి తల్లిపోగా, గుణంపుట్టి పిల్లబిడ్డ దీప మారిపోతదని బయపడి దేవర చెట్టుకు మొక్కుబళ్లు చెల్లించుకోగా దేవుడిచ్చిన బిడ్డ — నా చిన్న బిడ్డ — ఒక్కగానొక్క కూన — పుడుతూనే రాజులయ్యా కొప్పు కున్న మనవు' అర్ద్రిమైన కళ్లలో తిరిగిన కన్నీళ్లతో డగ్గుత్తికతో ఆ మాటన్నప్పుడు వెంకన్న మనస్సులో మిగిలిపోయిన చీకటి పటాపంచలై వెలుతురు నిండింది. బయట ప్రపంచం చీకటి కాకుండా సూర్యోదయమైంది—

తన జీవితానికి సార్థక్యం వార్ధక్యంలో కూడా కలుగలేదు. ఇక పంచత్వమే అతని జీవితానికి సార్థకత-రఘూపై వెంకన్నకు పుత్రప్రేమ ఉన్నది. నాయకుడు చెప్పిన కథకు, పన్నిన వ్యూహానికి అతనికి పిత్రృబాధ్యత ఎక్కువైనట్లు—నిండిన కడవ బరువుతో అడుగుసాగించి కుటీరానికి పోతున్నాడు వెంకన్న. రజని పెళ్లి ముందుగా రఘూకు చెప్పకుండా - అదృష్టవంతుడైన అతని చేతనే రాజులూ, రజనీలు వివాహితులు కావాలని - అది అతనికి గుణపాఠం కాగలదని సుగాలీలు, నమ్ముతున్నారు. రఘూకు ఒక చక్కని అనుభవం కాగలదని వెంకన్న అనుకున్నాడు. ఇక నాయకుడు పన్నిన వ్యూహం!

రాగిణి మద్రాసునుంచి ఎన్ని జాబులు వ్రాస్తున్నా రఘూ సమాధానం యివ్వని కారణం, రజనీ వ్యామోహమని అతను భావించాడు. కుటీరంలో రఘూ యింకా నిద్ర లేవలేదు. గుట్టుచప్పుడు కాకుండా తనకుతనే సమాధానించుకుని పదిరింపకుని రాగిణి ఉత్తరాలు కొన్ని పెట్టె తెరచి చూశాడు వెంకన్న. కన్నకడుపులా బాధ పడ్డాడు, మనసులో చీకటి కొంత సల్పి అవరించింది. (సశేషం)

★

# ★ సుభద్రా పరిణయం ★

(24 - వ పేజీ తరువాయి)

అమ్మతో చెప్పేరు తనని అమ్మ, పక్కింటి పిన్నిగారు, చెల్లాయి తీసుకెళ్ళి అతని కెదురుగా కూర్చోపెట్టేరు.

ఆమె సిగ్గుతో బరువెక్కిన కనురెప్పలను కొంచెంమీదకి ఎత్తి అతన్ని చూసింది. అంతే! ఆ ఎత్తినకళ్ళు కొంతసేపటివరకూ అలాగే వుండిపోయేయి. అతను కూడా అలాగే స్తంభించిపోయేడు. ఆమె పెదవులు నిశ్శబ్దంగా "కృష్ణారావు" అనే పేరుకు సరిపడ్డట్టు అల్లలాడేయి. ఆమె హృదయం ఆనందంతో పరవళ్ళుతొక్కింది. గబుక్కున అచేతనంగా వుండిపోయిన ఆమెకళ్లు దింపేసి రెప్ప వేసింది.

ఇంతలో పక్కింటి పిన్నిగారు "ఇదిగో మా అమ్మాయిపేరు సుభద్ర. ఈ పిల్లే పెళ్ళి కూతురు. ఏదమ్మ కొంచెం మొహంఎత్తు," అని సిగ్గుతోను, ఆనందంతోను కందిపోయిన ఆమె ముఖాన్ని కొంచెం మీదకి ఎత్తేరు. ఇద్దరి పెదిమలమీదా చిరునవ్వులు మెరిసేయి.

"అదేమిటండోయి. ఆ అమ్మాయి పెళ్ళి కూతురని మాకు తెలియదనుకుంటున్నారేమిటి, అలా చెపుతున్నారు. లేక పెళ్ళి కూతురుని మార్చేస్తారేమో అని మాకు భయమనుకున్నారా? అని అన్నాడు అతని మేనమామ.

"అందుకు కాదులెండి. ఈమధ్య మా వెంకట్రావు కూతురి పెళ్ళయేక ఆ పిల్ల మొగుడు, పెళ్ళిమాపులవాడు ఈ అమ్మాయే పెళ్ళి కూతురని చూపించలేదని చెప్పేట్ట. అంచేత అలా అన్నాను," అన్నారావిడ.

"అయితే అలా తప్పుపట్టినవాళ్ళు మరి ఇతనే మా అబ్బాయి. పేరు ఫలానా! ఇతనే పెళ్ళికొడుకని చెప్పేరా?" అని ఎదురు ప్రశ్న వేశారాయన.

"అబ్బే! వారు మొగపెళ్ళివారు కదండీ" అన్నారావిడ.

అందరూ నవ్వుకున్నారు. "ఏం అలా తప్పుపట్టా, అసలు అబ్బాయి చూడక్కరలేదు. ఫోటో పంపమని రాగనుంటే ఎలాగా వచ్చేడుకదా అని తీసుకొచ్చే" నన్నారాయన.

సుభద్ర నక్కడనుంచి తీసుకెళ్ళిపోయేరు గదిలోకి. తండ్రివచ్చి ఆమె వుద్దేశ్యం అడిగేడు మిగతావిషయాలు మాట్లాడానికి. తన అంగీకారం తెలియచేసింది. మరో నెల్రోజులలో వివాహం జరిగిపోయింది.

## 2

కృష్ణారావు, సుభద్రని తీసుకుని ఖరగ్‌పూరు బయలుదేరేడు. కటక్‌లో సరోజ స్టేషనుకొచ్చింది.

"ఏమే సరూ! శుభలేఖ పంపినా రాలేదు. ప్రజెంట్సు యివ్వవలసి వస్తుందని రాలేదనా?" అంది సుభద్ర.

"వేరే పనివుండి రాలేకపోయేనే. నీ కివ్వడానికి ఇప్పుడు తెచ్చేన్లే ప్రజంటు" అంటూ తను తెచ్చిన పేకెట్ ఆమెకు ఇచ్చింది. "ఏమే ప్రజంట్సు పుచ్చుకోవడమేనా లేకపోతే మీవార్ని చూపించుతావా?" అంది.

"నువ్వావేళ పొరపాటు పడ్డాయనే" అంటూ కంపార్టుమెంటులోకి చూస్తూ "కొంచెం యిలారండి" అంది. అతన్ని సరోజకి పరిచయం చేసింది. రైలు కదిలింది. "ఇద్దరికిద్దరూ ఒక్కలాంటివాళ్ళే జతపడ్డారు" అంది సరోజ. అందరూ నవ్వుకున్నారు.

ఖరగ్‌పూరులో దిగి ఇంటికెళ్లేసరికి కృష్ణవాళ్ళ మామ్మగారు పుస్తకం చదువుకుంటున్నారు.

"ఏం చాయనమ్మోయ్. పుస్తకం చదువుతున్నావు" అన్నాడు.

"భాగవతంరా! సుభద్రా పరిణయ ఘట్టం" అందావిడ సుభద్ర, కృష్ణారావు ఒకర్నొకరు చూసి నవ్వుకున్నారు. ఆ నవ్వులో అంతరార్థం కృష్ణ భోజనాలదగ్గర చెప్పేవరకు బోధపడలేదు.

ఆ సంగతి తెలిశాక ఆవిడ "ఔరా! ఎంత గడుసుదానివే" అని బుగ్గలు నొక్కుకుంది. అందరూ నవ్వుకున్నారు. ★

అతను ; 'మా ఆవిడకు హిస్టీరియా - చస్తున్నా - ఏం చేయాలో తోచటం లేదురా.'

మిత్రుడు : 'దానికి విచారగమెందుకురా? హిస్టీరియా రోగులు 120 ఏళ్ళు బ్రతుకుతారట!'

అతను : 'ఆవిడెన్నాళ్లుంటుందని కాదు నాబాధ. ఈ పరిస్థితిలో నేనెన్నాళ్ళుండగలనా అని-